వ్యవసాయ రంగంలో సమ్మిళిత అభివృద్ధితోనే రైతులకు మెరుగైన ఆదాయం సాధ్యం

రాష్ట్ర ఆర్థిక కమిషన్ పూర్వపు సభ్యులు ఆచార్య కె.యం.నాయుడు



విశాలాంధ్ర - తిరుపతి : వ్యవసాయ రంగంలో సమ్మిళిత అభివృద్ధితోనే రైతులకు మెరుగైన ఆదాయం సాధ్యమని రాష్ట్ర ఆర్థిక సంఘం పూర్వపు సభ్యులు ఆచార్య కె.యం. నాయుడు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంఘం 39వ వార్షికోత్సవ సదస్సును ఎస్వీయూ సెనేట్ హాల్లో ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక శాతం మంది వ్యవసాయ రంగంలోని కూలీలుగా పనిచేస్తున్నారని, అంతేకాకుండా రాష్ట్ర ఆర్థిక వనరులు కూడా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉందన్నారు. రైతులకు వివిధ రకాల పంటలలో పంటల ఫలానా కాలం వాటి యొక్క ధరలకు అనుగుణంగా సబ్సిడీలు అందిస్తూ రైతులకు కావలసిన వ్యవసాయ పరికరాలు, పనిముట్లలో పూర్తిస్థాయి సబ్సిడీలతో అందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని పురోగభివృద్ధి సాధించేటట్లు చేయవచ్చు అన్నారు. ఆర్థికశాస్త్ర విద్యార్థులు, పరిశోధకులు క్షేత్రస్థాయిలో రైతులు యొక్క సమస్యలపై పరిశోధన గావించి రైతులకు అతి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందేలా వివిధ వ్యవసాయ అనుబంధ రంగాలలోని ఉపాధి అవకాశాలను కూడా రైతులకు అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారి ఆదాయాన్ని పెంపొందించాలన్నారు. విశిష్ట అతిథి ఆచార్య ఎన్వి నారాయణ మాట్లాడుతూ విలువలతో కూడిన పర్యావరణ కాలుష్యం లేకుండా అభివృద్ధి జరగాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే పర్యావరణాన్ని ఏ విధంగా కూడా నష్టం కలిగించకుండా వ్యవసా యం, పరిశ్రమల రంగం, సేవా రంగాలలో పురోగతిని సాధించేందుకు వివిధ ప్రణాళిక ద్వారా కృషి చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్థిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆచార్య ఎల్ కె. మోహన్ రావు, ఆచార్య కోటేశ్వరరావు, ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి పద్మనాభం, తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు జ్యోతి శివజ్ఞానం, ఆచార్య హరి నారాయణ, సదస్సు కన్వీనర్లు ఆచార్య డి. కృష్ణమూర్తి, ఆచార్య ఎమ్. దేవరాజులు, విభాగ ఆచార్యులు సునీత, డాక్టర్ రాధిక, ఆచార్య జి.సవరయ్య, ఆచార్య జి. చంద్రశేఖరరావు, అకాడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ ఎస్ శివప్రసాద్, డాక్టర్ సుదర్శన్ రెడ్డి, డాక్టర్ ప్రతాప్, డాక్టర్ కుమార్ రాజు, డాక్టర్ వరదేశి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నమ్మాళ్వార్ ఆలయాన్ని దర్శించిన చిన్నజీయర్ స్వామి

- శిథిలమైన ఆలయాన్ని బాగు చేయాలన్న అర్చకులు

-టీటీడీ దృష్టికి తీసుకు వెళతానన్న స్వామీజీ

- పాలక మండలిలో చర్చిస్తామన్న టీటీడీ సభ్యులు

విశాలాంధ్ర -తిరుపతి : దేవదేవుడైన శ్రీమన్నారాయణున్ని నిత్యం సేవించడంలో ఆళ్వార్ లకు మించిన వారు ఎవ్వరూ లేరని, అలాంటి ఆళ్వార్లలో నమ్మాళ్వార్ కూడా ఒక్కరని ప్రముఖ వేద గురువు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి అన్నారు. మంగళవారం తిరుపతి లోని కపిలతీర్థం వద్దకు చేరుకుని నమ్మాళ్వార్ ను దర్శించుకున్నారు. అనంతరం నమ్మాళ్వార్ ఆలయానికి వెనుక భాగాన శిథిలమైన పురాతన కట్టడాలను పరిశీలించిన జీయర్ స్వామికి అక్కడి అర్చకులు నమ్మాళ్వార్ ఆలయం క్రీ.శ.1287లో నిర్మించారని, ఆ తర్వాత 1800సవత్సరంలో ఒక్కసారి ఆదునికీకరణ చేయడం జరిగింద న్నారు. అనంతరం ఆ ఆలయం శిథిలమైనప్పటికీ ఎవ్వరూ పట్టించు కోలేదని, ఎలాగైనా పురాతన ఆలయాన్ని బాగుచేయించాలని అభ్యర్థిం చారు. దీంతో స్వామీజీ శ్రీవారి సేవలో ఆళ్వార్లు చేసిన గొప్ప గొప్ప త్యాగాల గురించి వివరిస్తూ టీటీడీ ఆధ్వర్యంలో నమ్మాళ్వార్ పురాతన ఆలయాన్ని బాగు చేయించేలా చూడాలని తన వెంట వచ్చిన టీటీడీ పాలక మండలి సభ్యులు రామేశ్వరరావు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు సూచించారు. ఈ విషయంపై దేవస్థానంకు ఒక వినతి పత్రం కూడా పంపాలని అక్కడి అర్చకులకు సూచన చేయడంతో పురాతన ఆలయాన్ని బాగు చేయించేందుకు వచ్చే పాలక మండలి సమావేశంలో చర్చిస్తామని రామేశ్వరరావు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలు అక్కడి అర్చకులు హామీ ఇచ్చారు. అనంతరం ప్రస్తుతం పూజలు అందుకునే నమ్మాళ్వార్ ఆలయంలో దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అందరివాడు పులి మస్తాన్ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు

- ఘనంగా 7వ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పులి మస్తాన్ కాళహస్తి నియోజకవర్గం లో దళిత నాయకుడే కాదు అందరివాడని, ఎవరికి ఆపద వచ్చినా నేను ఉన్నాను అంటూ విషయం తెలిసిన మరుక్షణంలోనే అక్కడ ప్రత్యక్షమయ్యేవారని శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. పులి మస్తాన్ 7వ వర్ధంతి వేడుకలు వారు కుమారుడు పులి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆర్టీసి బస్సు స్టాండ్ దగ్గర అంబెద్కర్ విగ్రహం ప్రక్కన ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ పులి మస్తాన్ కాళహస్తి నియోజకవర్గం లో దళిత నాయకుడే కాదు అందరివాడని, ఎవరికి ఆపద వచ్చినా నేను ఉన్నాను అంటూ విషయం తెలిసిన మరుక్షణంలోనే అక్కడ ప్రత్యక్షమయ్యేవారని పులి మస్తాన్ చేసిన సేవలను కొనియాడారు. పులి మస్తాన్ కాంగ్రెస్ పార్టీలో అందరి మనలను పొందిన నాయకుడు మాత్రమే కాదు, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిసి సీఎం హెూదాలో తిరుపతికి వచ్చిన సందర్భముగా పులి మస్తాన్ ను దగ్గరకు పిలిపించుకుని జిల్లాలో దళిత సమస్యలను తెలుసుకునే విధముగా పులి మస్తాన్ ఎదిగాడు అంటే ఎవరికైనా ఆశ్చర్యమే మరి. కాళహస్తి నియోజకవర్గం లో పులి మస్తాన్ తిరగని పల్లి అంటూ ఏదైనా ఉంది అంటే ఎవరికైనా ఆశ్చర్యమేస్తుంది. ప్రతి పల్లెలోను పులి మస్తాన్ అంటే మా నాయకుడు అనిపించుకునే అంత ఎత్తుకు ఎదిగిన పులి మస్తాన్ 7వ వర్ధంతి సభలో నేను పాల్గొనడం, అదేకాకుండా దాదాపు 300 మంది పేదలకు అన్నదానం చేయడం, చాలా సంతోషదాయకం ఉందన్నారు. అదే కాకుండా, పులి మస్తాన్ కుమారుడు పులి శ్రీకాంత్ చేసే ప్రతి కార్యక్రమానికి నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇంకా వక్తలు మాట్లాడుతు, సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి జనమాల గురవయ్య మాట్లాడుతూ నాకు రాజకీయ ఓనమాలు నేర్పించిన ఒక రాజకీయ గురువు లాంటి వ్యక్తి మా పులి మస్తాన్, మా మామ అని నేను గర్వముగా చెప్పుకుంటానని అన్నారు. నేను ఒక జాతీయ పార్టీలో ఒక నాయకుడిగా ఎదిగినాను అంటే అది పులి మస్తాన్ స్ఫూర్తి అని అన్నారు. ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగి అల్లం మణి మాట్లాడుతూ పులి మస్తాన్ చనిపోయి ఇది ఏడో వర్ధంతి అంటే మేము నమ్మలేకపోతున్నాం, ఎందుకంటే పులి మస్తాన్ మా అందరి గుండెల్లో కొలువై ఉన్నాడని, అలాంటి పులి మస్తాన్ మా మధ్య లేకుండా పోవడం మాకు చాలా బాధగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళిత హక్కుల పోరాట సమితి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, చిన్నం కాళయ్య మాట్లాడుతూ మనం ఈరోజు పులి మస్తాన్ 7వ వర్ధంతి సభలో పెట్టిన ఈ దృశ్యమాలిక బ్యానర్ను చూస్తూ ఉంటే, నాకు కేరళలో అయ్యం కాళీ గుర్తుకొస్తున్నాడు, ఆయన 1800 సంవత్సరాల కాలములో కేరళలో, అయ్యం కాళీ అక్కడ ఉన్న దళిత వర్గాల పక్షాన నిలబడి పోరాడిన మహెూన్నత వ్యక్తి అలాంటి మహెూన్నత వ్యక్తుల్లో పులి మస్తాన్ అన్న కూడా ఆ కోవకు చెందిన వ్యక్తి, అని ఆయన వ్యాఖ్యానించారు. ఎక్కడైనా దళితులకు బీసీలకు ఎస్టీలకు అన్యాయం జరిగింది. అంటే అక్కడ నేను ఉన్నాను అని ముందుకు వచ్చే వ్యక్తి మన పులి మస్తాన్ అని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు చెప్పారు. పులి మస్తాన్ పెద్ద కుమారుడు, పులి శ్రీకాంత్ మాట్లాడుతూ మా నాన్నఏ ఆశయం కోసం అయితే, బ్రతికారో ఆ ఆశయం నెరవేరేవరకు నేను ఎస్సీ, ఎస్టీ, బీసీ, అణగారిన వర్గాల కోసం, నిరంతరం అత్యాచారాలకు గురి అవుతున్న మహిళల పక్షాన, నిలబడి అన్యాయాన్ని ఎదిరించి వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. మా నాన్నతర్వాత, మా నాన్నఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి నాకు తోడ్పడిన నా సహెూదరులందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందమాముల కోటయ్య, యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు. షేక్ లాల్ హ్యూమన్ రైట్సు స్టేట్ కమిటీ నెంబర్, కన్నలి రమేష్, జై భీమ్ ఆర్మీ నగర అధ్యక్షులు. దళిత నాయకులు గుడారి మధు, కాగితాల మధు, పల్లమాల బాబు, కస్తూరయ్య పాలమణి, గురవయ్య, గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోండి

-రాసరాయనాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అంబుడ్స్ పర్సన్ రాసరాయనాయుడు కోరారు. తొట్టంబేడు మండలం చియ్యవరం పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణే ధ్యేయంగా ఉపాధి హామీ చట్టం అమల్లోకి తెచ్చారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబం 100 రోజుల ఉపాధి పనులు చేయాలని ఆయన కోరారు. ప్రతి కూలీకి రోజుకు రూ.257లు కూలీ వచ్చే విధంగా పనులు కల్పించాలని ఆయన సూచించారు. ఈయన వెంట ఉపాధి హామీ ఏపీవో సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలలో గంజాయి స్మగ్లింగ్‌పై కేంద్ర విజిలెన్స్ కమిషన్‌చే విచారణ జరిపించాలి

- కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు లేఖ రాసిన రామచంద్ర యాదవ్

- హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న టీటీడీ ఈవో, పాలక మండలిపై కఠిన చర్యలు తీసుకోవాలి!

విశాలాంధ్ర - పుంగనూరు: ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన పవిత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత తిరుమలలో గంజాయి, మాదకద్రవ్యాలు స్మగ్లింగ్ పై కేంద్ర విజిలెన్స్ కమిషన్ ద్వారా విచారణ జరిపించాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కు రాష్ట్ర యువ నాయకుడు, వ్యాపారవేత్త బి రామచంద్ర యాదవ్ మంగళవారం రోజున లేఖ రాసినట్లు ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే డ్రగ్స్ లభ్యతలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉండగా, పవిత్రమైన తిరుమలకు కూడా వ్యాప్తి చెందడం సిగ్గుచేటు. అన్నారు ప్రపంచవ్యాప్తంగా ఈ చర్యతో హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. చిత్తూరు జిల్లాతో పాటు వాటిని తిరుమలకు చేర్చడం వెనుక కొందరు అధికార పార్టీ నాయకులు, పోలీస్ అధికారుల సహకారం లేకపోతే ఇది సాధ్యం కాదు. ప్రధానంగా సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం కల్పించడం నుంచి టీటీడీ అభాసుపాలు చేస్తున్న ఈవో ధర్మారెడ్డిని తొలగించి, టిటిడి పాలకమండలిని వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు అధికారులు, నాయకుల ప్రోత్సాహం లేకపోతే తిరుమలకు డ్రగ్స్ వెళ్లడం సాధ్యం కాదని, పోలీస్, నిఘా వ్యవస్థలు ఏమి చేస్తున్నాయని ప్రశ్నించడం జరిగింది. యువతను నిరుద్యోగులును చివరకు విద్యార్థులను డ్రగ్స్ కు బానిసలును చేసి వారి బంగారు జీవితాన్ని నాశనం చేయడం జరుగుతున్నది అన్నారు. పవిత్రమైన తిరుమల భద్రతను దెబ్బతీస్తున్న వారు ఎంతటి వారైనా వదలకుండా వారిపై చర్యలు చేపట్టాలని కోరడం జరిగిందన్నారు రాష్ట్ర ప్రభుత్వనికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు. దగ్గర్లో ఉన్నాయని విమర్శించారు తిరుమల తిరుపతి దేవస్థానం విదేశీ కానుకల విషయంలో 2018 నుంచి ఎఫ్ సి ఆర్ ఎ లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో 30 కోట్ల రూపాయల విదేశీ కరెన్సీకి సంబంధించి భక్తుల సొమ్ము రూ.3 కోట్లను ఆర్బిఐకి చెల్లించడం జరిగిందన్నారు ఈ పరిస్థితి ఈవో, పాలకమండలి చేతగాని తనానికి నిదర్శనం అన్నారు తిరుమల పవిత్రతను కాపాడేందుకు టీటీడీ ఈవో ధర్మారెడ్డిని వెంటనే తొలగించి బోర్డును రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. గంజాయిస్మగ్లింగ్, టీటీడీ నిధుల దుర్వినియోగంపై త్వరలోనే రాష్ట్ర గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

పదవీ విరమణ చేయు ప్రభుత్వ ఉద్యోగి యొక్క పెన్షన్ ప్రతిపాదనలను 6 నెలలు ముందుగానే డిడిఓలు పంపాలి

- ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ సి. చంద్ర మౌళి సింగ్

విశాలాంధ్ర- తిరుపతి : పదవి విరమణ చేయబోవు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి వారి యొక్క పెన్షన్ ప్రతిపాదనలను 6 నెలలు ముందుగానే పంపించేలా డిడిఓలు చర్యలు చేపట్టాలని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ సి. చంద్ర మౌళి సింగ్ తెలిపారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశం మందిరంలో పెన్షన్, జి పి ఎఫ్ అదాలత్ కార్యక్రమం ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ ఏజి మరియు డైరెక్టరేట్ ఆఫ్ ట్రెజరీ, ఏపీ వారు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ మాట్లాడుతూ పదవీ విరమణ చేయబోవు ప్రభుత్వ ఉద్యోగుల యొక్క పెన్షన్ దరఖాస్తులను సకాలంలో పూర్తి వివరాలతో తమకు పంపాలని సంబంధిత డిడిఓలకు సూచించారు. ఉద్యోగులకు సంబందించిన జిపిఎఫ్ నామినీ, మిస్సింగ్ క్రెడిట్స్ తదితర సమస్యలను త్వరితగతన పరిష్కరిష్కరించడం కోసం ఈ అదాలత్ ఉపయోగ పడుతుంది అని అన్నారు. జిల్లాలో దాదాపు చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు వారి యొక్క నామినీ వివరాలు నమోదు చేసుకోని వారు ఉన్నారని, కావున ప్రభుత్వ ఉద్యోగులు భవిష్యత్తులో వారికి రావాల్సిన బెనెఫిట్లకు సంబందించి ఇబ్బందులు తలెత్తకుండా జి.పి.ఎఫ్ ఖాతాలకు ఉద్యోగి యొక్క నామినీ వివరాలను రికార్డు లలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు.డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ శ్రీ బనొత్ రాకేశ్ నాయక్ మాట్లాడుతూ పెన్షనర్లకు సంబందించిన పూర్తి స్థాయిలో ఉన్న ప్రతిపాదనలను, గ్రీవెన్స్ లను 31 రోజుల లోపు పరిష్కరిస్తామని తెలిపారు. పెన్షనర్ల ప్రతిపాదనలను అకౌంటెంట్ జనరల్ కార్యాలయమునకు పంపించే ముందు పెన్షనర్ల యొక్క సంతకం మరియు ఫోన్ నెంబర్లు అన్ని సరిచూసుకొని దరఖాస్తులను పంపించాలని సూచించారు. ఫోన్ నంబర్ వలన పెన్షన్ ప్రతిపాదనలను సంబంధిత ఉద్యోగి ఆన్లైన్లో ఎప్పటికప్పుడు వారి దరఖాస్తు ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చని తెలిపారు.అనంతరం ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ చంద్రమౌళి సింగ్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ శ్రీ బనొత్ రాకేశ్ నాయక్, సీనియర్ డిఏజి సాయి గాంధీతో కలిసి పదవీ విరమణ పొందిన 25 మంది ఉద్యోగులకు చెందిన పెన్షన్ మంజూరు పత్రాలను, ఫైనల్ జి పి ఎఫ్ మంజూరు పత్రాలను కొందరికి అందజేశారు. ఈ పెన్షన్, జిపిఎఫ్ అదాలత్ లో సుమారు 50 దాకా అర్జీలు అందాయని, వాటిని త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ డిఏజి సాయి గాంధీ, టి. విజయ్ కుమార్ సీనియర్ అకౌంటెంట్ ఆఫీసర్, తిరుపతి జిల్లా ట్రెజరీ అధికారి లక్ష్మీకర్ రెడ్డి, ఏటిఓ ప్రసాద్, డిడి వోలు, పెన్షన్ దారులు, జిపిఎఫ్ హెూల్డర్స్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమిని విజయ వంతం చేయండి..

నవమి ఏర్పాట్లు పరిశీలించిన పారిశ్రామకవేత్త నారద రెడ్డి..

శ్రీరాముని పట్టాభిషేకం, సీతారాముల కళ్యాణం, ఊరేగింపుకు వేలాదిగా తరలి రావాలని పిలుపు..

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: మదనపల్లి పట్టణం చలపతిరావు కాలనీ, బహుద నది ఒడ్డున కొలువున్న శ్రీ ప్రసన్న వీరాంజనేయ స్వామివారి ఆలయంలో ఈనెల 30 గురువారం జరిగే శ్రీరామనవమి వేడుకలను విజయవంతం చేయాలని మదనపల్లికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్ఆర్సిపి నాయకులు వరదా రెడ్డి గారి నారద రెడ్డి పిలుపునిచ్చారు. ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం విలేకరుల సమావేశం జరిగింది. సందర్భంగా నారద రెడ్డి 10,116 ఉత్సవ ఖర్చులకు ఉత్సవ కమిటీకి అందజేశారు. అనంతరం శ్రీరామనవమి వేడుకలకు సిద్ధమవుతున్న ప్రసన్న వీరాంజనేయ స్వామి వారి ఆలయ ప్రత్యేక ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.. ఈ సందర్భంగా నారద రెడ్డి మాట్లాడుతూ...కుటంబ విలువలు తెలియజేసిన సీతారాములు ప్రపంచానికి ఆదర్శనీయులని, శ్రీరామనవమి పండుగ సందర్భంగా పురాతన ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామ పట్టాభి షేకం, సీతారాముల కళ్యాణోత్సవం, స్వామి వార్ల ఊరేగింపు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పుర ప్రముఖులు, భక్తాదులు పాల్గొని దేవుని కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం అనువైన విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేదర సంఘం ప్రెసిడెంట్ శ్రీరాములు, సెక్రటరీ శ్రీనివాసులు, జ్యోతి వర ప్రసాద్, నంజుండ, శంకర్, రాజు, రెడ్డెప్ప, వెంకటరమణ, మణికంఠ, గురుమూర్తి, మేదర సంఘం నాయకులు పాల్గొన్నారు

రక్తం కోరత లేని సమాజం నిర్మించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రక్తము కోరత లేని సమాజము నిర్మించాని ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ పేర్కొన్నారు. అన్నమ య్య జిల్లా రాయచోటి పట్టణానికి చెందిన శైలజ అనే మహిళకు రక్తము అవసరం కాగా డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్‌ని సంప్రదించగా ఆయన వెంటనే రాజేంద్ర అనే యువకుడు చే ఏ పాజిటివ్ రక్తదానముచేయించారు. ఈకార్యక్రమంలోకమిటీసభ్యులుమహమ్మద్ పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చూడాలన్నదే తమ ఆకాంక్ష..

జనసేన పార్టీ మదనపల్లె ఇన్‌ఛార్జ్ గంగారపు స్వాతి రామదాస్ చౌదరి..

విశాలాంధ్ర- మదనపల్లి : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చూడాలన్నదే తమ ఆకాంక్ష అని జనసేన పార్టీ మదనపల్లె ఇన్ఛార్జ్ గంగారపు స్వాతి రామదాస్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లె జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, జనసేన రాయలసీమ కోకన్వీనర్ రాందాస్ చౌదరిల అధ్యక్షతన కార్యకర్తలతో నియోజకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రానున్న 2024 ఎన్నికల్లో జనసేన ను అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని ఆ సభవం వ్యక్తం చేశారు. పార్టీ గెలుపు కోసం జనసైనికులు ఎన్ని అవాంతరాలు ఎదురైనా పార్టీ గెలుపుకు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేసి ప్రజలకు సంక్షేమ పాలన అందించే దిశగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ కేడర్ల నాయకులు కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, జనసేన పార్టీ నాయకులుపాల్గొన్నారు. కాక స్వాతి రాందాస్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్వాతి రాందాస్ చౌదరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్, జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, ఐటి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జగదీష్ నాయుని, గ్రానైట్ బాబు, గోపాలకృష్ణ, నాగవేణి, కుమార్, దేవేంద్ర, రాధికా, శర్వాణ, పాల్గొన్నారు.

ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించారాదు

- ఆరోగ్యం తరువాతే ఏదైనా

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండలం పరిధిలోని సుద్ద గుంట గ్రామం లో జరుగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ ఐదవ రోజు ప్రత్యేక శిబిరంలో కార్వేటి నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో సుద్దగుంట గ్రామస్తులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపీనాథ్ బృందంతో ప్రత్యేక వైద్య శిబిరంలో వైద్యుల బృందం 58 మందికి పరీక్షలు నిర్వహించి సూచనలు, మందులు అందించారు. అందిరికి ఆరోగ్యకరమైన సంతోషకరమైన జీవన విధానాల గురించి వివరించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి బాబయ్య ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని సందర్శించి ప్రభుత్వ విద్యావ్యవస్థ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రభుత్వ విద్యావ్యవస్థకు సహకరించాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సూచించారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు సుద్దగుంట గ్రామంలో 15 నుంచి 25 ఏళ్లలోపు ఉన్న నిరుద్యోగ యువకుల గురించి ఇంటింటికి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,సుద్దగుంట గ్రామస్తులు పాల్గొన్నారు.

రాగి జావాను విద్యార్థులకు తొలగించాలి: ఎంఇఓ

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండలంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రాగి జావాను తొలగించలని ఉపధ్యాయులకు ఎంఇఓ బాబాయ్య సూచించారు. మంగళవారం సంపత్, ఉర్దూ యూపీ, బిసి కాలనీ, పిహెచ్ డబ్ల్యూ, బంద్రవ్, సుద్దగుంట పాఠశాలను మండల విద్యశాఖధికారి పరిశీలించరు. ఈ సందర్భంగా వార్షిక పరీక్షలకు సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉపధ్యాయులు డైరిని తప్పనిసరిగా వ్రాయలని ముఖ హాజరు తప్పక ఇన్ అవుట్ నమోదు చేయాలన్నారు. ఏప్రిల్ 3వ తేదీ నుండి వార్షిక పరీక్షలు జరుగుతుందని పేర్కొన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. ఎంఇవొ వెంట సిఆర్పి గణేష్, ఉపధ్యాయుల పాల్గొన్నారు.

విద్యార్థులను కులం పేరుతో దూషిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

సిపిఐ,ఎన్ఎస్ యుఐ, డిబిఎస్ఎఫ్ -ధర్నా,డిమాండ్

విశాలాంధ్ర-పీలేరు: -పీలేరు నియోజకవర్గంలోని కె వి పల్లి మండలంలోని గ్యారంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయులు గా పని చేస్తున్న వరప్రసాద్ రెడ్డి విద్యార్థుల ను కులం పేరుతో దూసిస్తూ, మానసిక ఆవేదనకు గురిచేస్తున్న వైనాన్ని సిపిఐ, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, సిపిఐ,ఎన్ఎస్ యుఐ, డిబిఎస్ఎఫ్ మరియు దళిత సంఘాల పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ,ఎమ్మార్పీఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ దుద్దు రామకృష్ణ మాదిగ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు టి ఎల్ వెంకటేష్, డిబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు భాను ప్రకాష్ లు సంయుక్తంగా మాట్లాడుతూ.స్వతంత్ర భారత దేశంలో 78 సంవత్సరాలు కావస్తున్నా ఇంకా పాఠశాల లో, తరగతి గదిలో అంటరానితనం, కుల వివక్ష రూపు మాయలేదని, సమాజంలో ని అందరూ సమానమని, నైతిక విలువలు తో ఉన్నత విద్యాబోధన చేయాల్సిన తెలుగు ఉపాధ్యాయులు వరప్రసాద్ రెడ్డి విద్యార్థుల ను కులం పేరుతో దూసిస్తూ వారిని మానసిక క్షోభ కు గురి చేయడం బాధాకరమని కుల వివక్ష చూపిస్తున్న ఉపాధ్యాయుని పై విచారణ చేసి ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇటువంటి వారిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.కె. వి. పల్లి మండల విద్యాశాఖాధికారి వచ్చి విచారించి తగు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా ను విరమించి ఉపాధ్యాయులు వరప్రసాద్ రెడ్డి పై విద్యార్థులు, ప్రజాసంఘాలు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కో.. కన్వీనర్ సద్దల ప్రేమ్ కుమార్ మాదిగవిద్యార్థులను కులం పేరుతో దూషిస్తున్న తెలుగు ఉపాధ్యాయులు వరప్రసాద్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ధర్నా,నిరసన,చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కో.. కన్వీనర్ సద్దల ప్రేమ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ సంధిపాకుల ఎర్రయ్య మాదిగ, మాదిగ యువసేన నియోజకవర్గ నాయకులు మూస్తూరి విశ్వనాథ మాదిగ, ఎమ్మెస్పీ నాయకులు దొడ్డి శ్రీరాములు మాదిగ,ఈపూరి వెంకటరమణ మాదిగ, బరుగు చంద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ కె. వి. పల్లి మండల కన్వీనర్ గెనుపూరి ఆనంద్ మాదిగ, అమృతపూరి అశోక్ సామ్రాట్ మాదిగ, అమృతపూరి రామాంజులు మాదిగ, అమృతపూరి వీరాంజ నేయులు మాదిగ,అమృతపూరి హేమంత్ కుమార్ మాదిగ, నాయకులు సంపత్ కుమార్, ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ సంధిపాకుల ఎర్రయ్య మాదిగ, మాదిగ యువసేన నియోజకవర్గ నాయకులు మూస్తూరి విశ్వనాథ మాదిగ, ఎమ్మెస్పీ నాయకులు దొడ్డి శ్రీరాములు మాదిగ,ఈపూరి వెంకటరమణ మాదిగ, బరుగు చంద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ కె. వి. పల్లి మండల కన్వీనర్ గెనుపూరి ఆనంద్ మాదిగ, అమృతపూరి అశోక్ సామ్రాట్ మాదిగ, అమృతపూరి రామాంజులు మాదిగ, అమృతపూరి వీరాంజనేయులు మాదిగ, అమృతపూరి హేమంత్ కుమార్ మాదిగ,ఎన్ఎస్ యుఐ నాయకులు సంపత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి సిటీ, రామచంద్రాపురం, డక్కిలి, బాలాయపల్లి, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, సదుం, సోమల, శాంతిపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

చిత్తూరు నగరపాలక సంస్థ బడ్జెట్ అంచనా రూ.273.12కోట్లు: మేయర్

నగరాభివృద్ధికి రూ.100కోట్లు : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నగరపాలక సంస్థ 2023-24 సంవత్సరం బడ్జెట్ అంచనాలను రూ.273.12 కోట్లతో రూపొందించినట్లు నగర మేయర్ ఎస్. అముద చెప్పారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం మంగళవారం నగరపాలక సమావేశ మందిరంలో నగర మేయర్ ఎస్ అముద అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా 2023 -24 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ ఆమోదించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నగరపాలక సంస్థకు సాధారణ, మూలధన జమల ద్వారా రూ.273,12,35,033 వస్తుందగా, రూ.195,01,25,860 సాధారణ మూల ధనం వ్యయంగా అంచనా వేశారు. ఎక్స్ అఫిషియో సభ్యుల హోదాలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సభకు హాజరయ్యారు.బడ్జెట్ సమావేశం సందర్భంగా నగర కమిషనర్ జె అరుణ నగరపాలక సంస్థ బడ్జెట్ ప్రాధాన్యత అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కౌన్సిల్ సభ్యులకు వివరించారు. ఈ బడ్జెట్లో నగరంలో రోడ్లు, వీధి దీపాలు, నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నట్లు కమిషనర్ వివరించారు. విలీన పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వివరించారు. చిత్తూరు శాశ్వత తాగునీటి సరఫరా కోసం ఉద్దేశించిన అడవిపల్లి రిజర్వాయర్ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇందులో భాగంగా ఏడు ఈఎల్ఎస్ఆర్ ట్యాంకులు మంజూరు అయినట్లు కమిషనర్ వివరించారు. అనంతరం ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం, ప్రణాళిక, రెవెన్యూ, మెప్మా, సాధారణ పరిపాలన, వార్డు సచివాలయాలు అంశాలపై శాఖాధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు.నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నగర మేయర్ ఎస్ అముద చెప్పారు. తదుపరి నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం మంగళవారం మధ్యాహ్నం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. గడపగడపకు మన ప్రభుత్వం, ఇతర ప్రభుత్వ నిధుల ద్వారా అన్ని వార్డుల్లో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు.ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.. నగరంలో అభివృద్ధి పనుల కోసం ఇటీవలే రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి చర్చించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నగరాభివృద్ధికి రూ.100 కోట్లు నిధులు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారని వివరించారు. వీటితోపాటు నగరంలోని ఐదు ప్రధాన రహదారులను రూ.20 కోట్లతో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నగర పరిధిలోని ప్రధాన వార్డులతో పాటు, విలీన పంచాయతీల్లో రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో భాగంగా కౌన్సిల్ సభ్యులు వార్డు పరిధిలో పలు సమస్యలను తెలియజేశారు. కార్పొరేటర్లు తెలియజేసిన సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ జె అరుణ తెలియజేశారు. అత్యవసర సమావేశంలో భాగంగా పలు అజెండా అంశాలపై సభ్యులు చర్చించి ఆమోదించారు. ప్రధానంగా నగర పరిధిలోని సీబీఐ రోడ్డు (కార్పోర్ట్ బంగ్లా రోడ్డు) పేరును బివిఎస్ కణ్ణన్ రోడ్డుగా నామకరణం చేయడానికి, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ -2016 మేరకు తేనె బండ వద్ద సి అండ్ డీ వేస్ట్ ప్లాంట్ నిర్మాణము కోసం ఏజెన్సీని గుర్తించి ఆమోదించడం, నగరపాలక సంస్థ వాహనాల షెడ్ ఎదురుగా ఉన్న స్థలంలో ఎక్స్ సర్వీస్ మెన్ యూనియన్ అభ్యర్థుల మేరకు సైనికుల జ్ఞాపకార్థంగా స్మారక స్థూపం ఏర్పాటు చేయుటకు స్థలము కోసం తాసిల్దారు వారికి పంపుటకు, నగరంలోని కూరగాయల మార్కెట్, జంతు వధశాల, ఎన్టీఆర్ బస్టాండ్, కాను బ్రహ్మానంద రెడ్డి బస్టాండ్కు 2023-24 సంవత్సరానికి బహిరంగ వేలం పాట నిర్వహించడానికి ఆమోదించారు. వీటితోపాటు టేబుల్ అజెండాగా నీటి సరఫరా నిబంధనలు, 1,2,50 డివిజన్లకు సంబంధించి 50వ డివిజన్లోని అంగన్వాడీ కేంద్రం స్థలంలో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు, 33,34,35 వార్డులకు సంబంధించి అర్బన్ డిస్పెన్సరీ ఎదురుగా ఉన్న స్థలంలో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు తదితర అంశాలకు కౌన్సిల్ ఆమోదించింది. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంఈ ధనలక్ష్మి, ఎంహెచ్ఓ డా.లోకేష్, ఏసీపీ రామకృష్ణుడు, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సీఎంఎం గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బిజేపీ మోడీ ప్రభుత్వంపోలవరం ప్రాజెక్టుఎత్తు నుతగ్గిస్తుంటే ముఖ్యమంత్రికి ఉలుకులేదు పలుకులేదు

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు తీవ్ర విమర్శ

విశాలాంధ్ర - పలమనేరు : ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి అయిన పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తు తగ్గించడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నందుకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పలమనేరు డివిజన్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ సమితి కార్య దర్శి .ఎం సుబ్రహ్మణ్యం ఆధ్వ ర్యంలో జరిగింది.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ చిత్తూ రు జిల్లా కార్యదర్శి ఎస్ నాగ రాజు మాట్లాడుతూ... సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు 27 నచిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు దీక్ష చేపట్టడం జరిగింది.28 న రెవెన్యూ డివిజనల్ కార్యాలయం అర్ డి ఓ పలమనేరులో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. 2014 రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని పోల వరం ప్రాజెక్టు ను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించామనిహామీ ఇచ్చిన ప్రస్తుతం ప్రాజెక్టు ఎత్తును తగ్గిం చడానికి కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తున్న విధానం చూస్తే రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజల్ని మోసం చేయడం తప్ప వేరే కాదన్నారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తయితే లక్షలాది ఎకరాలకు సాగునీరు సరఫరా అవుతుందని తద్వారా రైతులు పంటలు పండించుకొని మన రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గిస్తుం టే మన రాష్ట్రంలోని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉలుకు లేదు పలుకు లేదని వ్యంగ్యంగా విమ ర్శిం చారు. 28 ఎంపీలను పెట్టుకొని మోడీని ప్రశ్నించడంలో బేదురుతున్నారని విమర్శిం చారు.రాష్ట్ర ప్రభుత్వం కేసులకు భయపడి గట్టిగా నిలదీయలేకపోవడంతో నే నేడు 150 అడుగుల ఎత్తు నుండి 130కు తగ్గించడం వల్ల ప్రాజెక్టు ఎత్తు తగ్గితే నీటి సరఫరా లేక రాయల సీమకు ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు పోల వరం తగ్గించే ఆలోచన మానుకొని యధావిధిగా కొనసాగించాలని నిర్వాసి తులకు నష్టపరిహారం చెల్లించాలని లేనిచో భవిష్యత్తులో ప్రజల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం,సిపిఐ నాయకులు ఏ గురప్పా, బంగారుపాళ్యం మండలం సిపిఐ నాయకులు కే రామమూర్తి, పార్టీ నాయకులు నందిని, నాగేశ్వరరావు,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

గమ్యం చేరడానికి ధ్యానం అవసరం: శ్రీ మిట్ట మనోహర్

విశాలాంధ్ర- వెదురుకుప్పం:గమ్యం చేరడానికి ధ్యానం అవసరం అని ప్రముఖ ఆధ్యాత్మిక పిరమిడ్ ధ్యాన మందిరం హైదరాబాదుకు చెందిన మిట్ట మనోహర్ అన్నారు. మంగ ళవారం చవటగుంట జెడ్పి హైస్కూల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందింప చేసే విధానాన్ని విద్యార్థులకు తెలిపారు."శ్వాస మీద ధ్యాస"ఉంచడం వలన మనిషికి శక్తి రీఛార్జ్ అవుతుందని తద్వారా గమనం చేరుకోవడానికి సులభం అవుతుందని ఆయన పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి జీవన నైపుణ్యాలను, ధ్యానం యొక్క ప్రయోజనాలను తెలిపారు.ఈ సందర్భంగా వెదురుకుప్పం మండల విశ్రాంత విద్యాశాఖ అధికారి బండి జగదీశ్వర రెడ్డి మాట్లాడుతూ ధ్యానం మనిషికి ఏకాగ్రతను ధైర్యాన్ని ఇస్తుందని ఇది ప్రతి ఒక్కరూ చిన్న పెద్ద తేడా లేకుండా అవలంబించి మానసిక సంతోషాన్ని పొందవచ్చని తెలిపారు. ప్రధానో పాధ్యా యులు వెంకటరమణారెడ్డి గారు ప్రసంగిస్తూ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని సుభాష్ పత్రీజీ స్థాపిం చారని ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్థ సేవలం దిస్తోందని వీరి ఉపదేశాలను తూచా తప్పకుండా పాటించి ఉత్తమ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిరమిడ్ ధ్యాన మందిరం కార్యకర్తలు పేట భారతమ్మ,పేట భాను ప్రసాద్,పుత్తూరు మురళి రెడ్డి,శ్యామల,డాక్టర్ బండి ప్రభా కర్ రెడ్డి, కమలనాబన్,జ్యోత్స్న,విజయలక్ష్మి,మునిరత్నం, తదితర ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

నేషనల్ మెరిట్ స్కాలర్షిప్కు ఎంపికైన విద్యార్థులుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని కొత్త ఇండ్లులో గల మున్సిపల్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు 15 మంది విద్యార్థులు ఏకకాలంలో ఎంపిక కావడంతో పాఠశాల ఆవరణం నందు ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం యాదవ్ అధ్యక్షతన మంగళవారం రోజున జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం మున్సిపల్ చైర్మన్ హలీం భాష కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి ఆ విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ హలీం భాష మాట్లాడుతూ ఎంతో డబ్బులు ఖర్చు పెట్టి ప్రైవేట్ పాఠశాలల చదివిస్తున్నప్పటికీ నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు ఏ ఒక్క విద్యార్థి ఎంపిక కావడం లేదన్నారు మున్సిపల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 15 మంది ఎంపీక కావడం అంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పుల వలన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారన్నారు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో కూడా మా విద్యార్థులు అధిక మంది ఉత్తీర్ణత శాతం సాధిస్తారని పేర్కొన్నారు నేడు నాడు ద్వారా విద్యాలయాలను మెరుగు పరచడంతో పాటు సులభమైన పద్ధతిలో విద్యాభ్యాసం బోధించడం వలన విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నజీర్ భాష ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో గంజాయి స్థావరాలు ఎక్కడున్న గుర్తించాలని సాక్షాత్తు రాష్ట్ర డిజిపి ఆదేశాలు ఇవ్వడంతో జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు పుంగనూరు అర్బన్ సీఐ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని భగత్ సింగ్ కాలనీ నందు మంగళవారం రోజున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఏలాంటి రికార్డులు లేని 23 ద్విచక్ర వాహనాలను ఒక కేజీ గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిఐ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని నిరుద్యోగ యువతను పాడు చేసే విధంగా మత్తు పదార్థాలు విక్రయిస్తే అలాంటి వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు ముఖ్యంగా గుర్తు తెలియని వ్యక్తులు మీ మీ ప్రాంతాల్లో సంతరించినట్లు అనుమానం వ్యక్తం అయితే స్థానిక ప్రజలు వెంటనే పోలీస్ వారుకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మోహన్ కుమార్ ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ ది లక్కీలెగ్ అని తేలిపోయింది !

బాబు పవనాలు వీస్తున్నాయి - చిత్తూరు మంత్రులకు ఓటమి తప్పదు : టిడిపి ప్రతినిధి సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రాష్ట్రంలో నలుగురు టిడిపి ఎమ్మెల్సీలు గెలవడంతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ది లక్కీ లెగ్గని తేలిపోయిందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెల్చి చెప్పారు. జనవరి 27 న కుప్పంలో ప్రారంభమైన ఆయన పాదయాత్ర ఉమ్మడి చిత్తూరు జిల్లా దాటకముందే మూడు పట్టభద్రుల నియోజక వర్గాలలో టిడిపి అభ్యర్థులు ఎమ్మెల్సీలుగా గెలిచారని చెప్పారు. అనంతపురం జిల్లాలో పాదయాత్ర ప్రారంభం కాగానే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లోను టిడిపి అభ్యర్థి గెలిచారని తెలిపారు. ఇదంతా లోకేష్ పాదయాత్ర మహిమ అన్నది వైకాపా నేతలు గుర్తించాలని చెప్పారు. ఈ ఫలితాలను చూసిన తరువాత అయినా మంత్రి రోజా వక్ర బుద్ధితో లోకేష్ పై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. టిడిపి ఏర్పడిన 40 ఏళ్లలో తొలిసారిగా పశ్చిమ, తూర్పు రాయల సీమ పట్టభద్రుల నియోజక వర్గాలలో పార్టీ అభ్యర్థులు గెలిచారని చెప్పారు. రాయల సీమలో " బిడ్డ పుట్టిన వేల గొడ్డు వచ్చిన వేల" అన్న నానుడి ఉందని చెప్పారు. దాని ప్రకారం లోకేష్ పాదయాత్ర ప్రారంభించిన వేళా విశేషం వల్ల నలుగురు ఎమ్మెల్సీలు అనుకోని విధంగా విజయం సాధించారని చెప్పారు. వైకాపా నేతలు కోట్లు ఖర్చు పెట్టి ఓట్లు కొనాలని చేసిన ప్రయత్నాలు ఫలించ లేదని తెలిపారు .టిడిపి అభ్యర్థులు పైసా ఖర్చు పెట్టకుండా గెలిచారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 108 నియోజక వర్గాలలో ఏడు లక్షలకు పైగా ఓట్లు వేసిన పట్టభద్రులు ఇచ్చిన తీర్పు ప్రజల అభీష్టానికి అద్దం పట్టిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పులివెందులలో జగన్ను ప్రజలు ఓడించి రికార్డ్ సృష్టిస్తారని ఆయన జోస్యం చెప్పారు. లోకేష్ పాదయాత్ర ప్రారంభించిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న మొత్తం 14 స్థానాలను టిడిపి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో విర్రవీగుతున్న మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్ కె రోజా రెడ్డి, కళత్తూరు నారాయణ స్వామి కూడా ఓడిపోవడం ఖాయమని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రారంభమైన చంద్రబాబు పవనాలు ఎన్నికల నాటికి సునామిగా మారుతాయని చెప్పారు. బాబు సునామీలో జగన్ పార్టీ పూర్తిగా తుడిచి పెట్టుకుని పోతుందని సుధాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట: చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు తెలిపారు. మంగ ళవారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో మూడో విడత ఆసరా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు . పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ దాదాపుగా నెరవేర్చి కొత్త రికార్డును ముఖ్యమంత్రి సృష్టించారన్నారు. పలు సంక్షేమ కార్యక్రమంలో చేపడుతున్న ఈ ప్రభుత్వానికి మహిళలు అండగా ఉండాలని తెలిపారు. డిఆర్డిఏ పిడి తులసి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం విభిన్న పథకాల ప్రవేశపెట్టిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు మూడో విడత ఆసరా నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు డి ఆర్ డి అధికారులు స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంఘ మిత్రల అధ్యక్షురాలుగా కవిత

విశాలాంధ్ర -తిరుపతి: బైరెడ్డిపల్లి మండల సంఘమిత్రల అధ్యక్షురాలుగా కవిత ఎంపికయ్యారు.మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో ని వెలుగు కార్యాలయం నందు మంగళవారం ఉదయం నూతనంగా సంఘ మిత్రల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. సంఘ మిత్రాల అధ్యక్షరాలుగా తిరుమల కవిత (నెల్లిపట్ల), కార్యదర్శి వి.భువనేశ్వరి (కామినేపల్లి), కోశాధికారి కె.సావిత్రమ్మ (రామనపల్లి), ఉపాధ్యక్షుడు ఎల్.లక్ష్మన్న (దాసర్లపల్లి), సహాయ కార్యదర్శి ఎస్. జౌహార్ బాషా(లక్కనపల్లి),పి.నాగరాజు జిల్లా కార్యదర్శి (దేవదొడ్డి) ఎన్నుకోవడం జరిగింది. వీరి ఎన్నికపై సంఘాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు తిరుమల కవిత మాట్లాడుతూ సంఘ మిత్రాలకు ప్రభుత్వం కల్పిస్తున్న సేవలను క్షుణ్ణంగా వినియోగించుకొంటూ, సంఘాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. సంఘాల్లో లోపాలు మా దృష్టికి తీసుకొస్తే బేధం లేకుండా పరిష్కరించబడుతుందన్నారు .మండలంలో కొనసాగుతున్న వెలుగు గ్రూప్స్ సభ్యులు సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సంఘమిత్రాలు పాల్గొన్నారు.

వైద్య రంగానికి ప్రభుత్వం పెద్ద పీట

- జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు

విశాలాంధ్ర - కార్వేటినగరం: పేదల ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు.మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో టీబీ రోగులకు జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు, ఎంపీడివో మోహన్ మురళి ఆధ్వర్యంలో పౌష్టికాహారంతో కూడిన కిట్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంచి సేవా చేసే వృత్తిలో కొనసాగుతున్న మీరు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించగలరని పేర్కొన్నారు. ప్రజల ముంగిటకే వైద్యసేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందని అన్నారు. అనంతరం ఎంపీడివో మాట్లాడుతూ జిల్లా లో 1562 మంది టీబీ రోగులు ఉన్నారని,పోషకాహార లోపం వల్లే టీబీ రోగం వ్యాప్తిం చెందుతుందని, ప్రతి ఒక్కరూ మంచి పోషకాకారంతో కూడుకున్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌభాగ్య, డాక్టర్ మురళి, డాక్టర్ గోపినాద్ వైద్యాధికారులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

పలమనేరు -విశాలాంధ్ర : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వెంకటే గౌడ, జడ్పీ చైర్ పర్సన్ శ్రీనివాసులుహాజరై మాట్లాడుతూ... వైయస్సార్ ఆసరా 3వ విడత కార్యక్రమంలో భాగంగా మొత్తం అర్హత సాధించిన సంఘాలు 785 మొత్తం సంఘ సభ్యుల సంఖ్య 6732 మొత్తం అర్హత సాధించిన 30,85,24,104/ నాలుగు విడతల గాను మొదటి విడత మొత్తం సంఘాల సంఖ్య 783 మొత్తం సంఘ సభ్యుల సంఖ్య 67 14 మొత్తం రూ 7,69, 57,518 / రెండవ విడత మొత్తం సంఘాల సంఖ్య 785 మొత్తం సంఘ సభ్యుల సంఖ్య 67 32 మొత్తం రూ 7,73,14,046/ మూడవ విడత మొత్తం సంఘాల సంఖ్య 785 మొత్తం సంఘం సభ్యుల సంఖ్య 67 32 మొత్తం రూ 7,71, 31,127/ ఇలా మొత్తం మూడు విడతల్లో జమ చేసిన మొత్తం రూ 23,14,02,69 1 / ఇలా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే సీఎంజగన్మోహన్ రెడ్డి జయమని తెలిపారు.ఏ ప్రభుత్వము చేయని విధంగా అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి చెందే విధంగా రూపకల్పన చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో అయితే మహిళలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు వేసి ఉండిపోయారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి మహిళల ఖాతాల్లో మూడు విడతలగా నగదు జమ చేయడంజరిగిందన్నారు. మరలా మీ అందరి సహాయ సహకారాలు మన ఎమ్మెల్యే వెంకటే గౌడ కు అందించాలని తెలిపారు. మన ప్రభుత్వం 2024 సంవత్సరంలో కూడా ఏర్పడి మన ఎమ్మెల్యేను గెలిపించుకొని సీఎం జగన్మోహన్ రెడ్డి ఉండాలని తెలిపారు. అనంతరం మౌనిక అనే బాలిక కూచిపూడి నాట్యం వేసి అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,టౌన్ కన్వీనర్ ఎస్ కె ఎస్ జాఫర్,మాజీ టౌన్ కన్వీనర్ మండి సుధా,గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, స్థానిక కౌన్సిలర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ కిరణ్, చాన్మా కమల్,బి ఆర్ సి కుమార్, కోదండ రామయ్య, శ్యామ్ సుందర్ రాజ్, నాగరాజ్, రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, జై కుమార్,రహీం ఖాన్,రవి, సింగల్ విండో ప్రెసిడెంట్ రఘునాథ్,ముజ్జు, హైదర్,షబ్బీర్,హేమంత్,రాజేష్, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, పీడీ రాధమ్మ, మయూరి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో వ్యాధినిరోధక శక్తికి పౌష్టికాహారం అవసరం:ఎంపీపీ

విశాలాంధ్ర - వి. కోట : పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెంచడానికి పౌష్టికాహారం అవసరమని ఎంపిపి యువరాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయములో పౌష్టికాహార పక్షోత్సవాలను ఎంపీపీ యువరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలో గోరుముద్ద తో నాణ్యమైన ఆహారం అందిస్తున్నారని ఈ మధ్యనే రాగి జావను కూడా అందిస్తున్నారని అన్నారు . అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి రోజు పిల్లలకు అందించే ఆహారంలో వంటలను చిరుధాన్యాలతో అందించాల న్నారు. చిరుధాన్యాలతో పౌష్టికాహారం తీసుకోవడం వలన ఎదిగే పిల్లలకు కావాల్సిన పోషకాలు అందుతాయని తద్వారా వ్యాధినిరోధక శక్తి పెరిగి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు చిరుధాన్యాలతో చేసిన పోషకాహార ప్రదర్శనలను చూసి అభినందించారు. అలాగే గ్రామాల్లో బాల్య వివాహాలు అరికట్టేందుకు అంగన్వాడీ కార్యకర్తలు చొరవ చూపాల్నానారు. చిన్న వయసులో జరిగే వివాహాలతో ఆడపిల్లలకు కలిగే నష్టాలను వివరించాలనికోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రెడ్డి , రోడ్డు కార్పొరేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ బాలాగురునాథ్ , సింగల్ విండో చేర్మన్ ధవనం భక్తవస్థలం ,ఎస్సీ సెల్ అధ్యక్షులు బాబు , మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు , ముదందొడ్డి సర్పంచ్ దామోదర్ , వి. కోట డీసీసీ బ్యాంక్ చైర్మన్ దవనం భక్తవత్సలం, సీడిపివో ప్రియదర్శిని , ఐసీడీఎస్ సూపర్వైజర్లుగీతమ్మ,సునీత,పుష్ప, లత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలాబ్‌ను సబ్‌యూనిట్ అధికారితనిఖీ

విశాలాంధ్ర - పలమనేరు : ఏరియా ఆసుపత్రి ల్యాబ్ నుసబ్ యూనిట్ అధి కారి జై శంకర్ తనిఖీ చేశారు.ఇందులో భాగంగా మండలంలో జ్వరాలు నమోదుపై అరా తీయడం జరిగింద న్నారు. గత వారం రోజులలో లాబ్ నందు జ్వరాల నమోదును పరిశీలించివాటి రిపోర్ట్స్ ఆధారంగా ఎటువంటి మలేరియా డెంగు కేసులు నమోదు కాలేదని వాతావరణ ప్రభావ ముచే వచ్చే మాములు ఫ్లూ లక్ష నాలతో వచ్చే వళ్ళు నొప్పులు, జలుబు, జ్వరలతో నమోదు అయినాయి. అందుకు ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని రద్దీ ప్రదేశాలకు వెల్లడము మనుకోవాలని తప్పని సరిగా మాస్కులు ధరించాలని సొంత వైద్యము మాను కోవాలని ఫ్లూ లక్ష నలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి వైద్యము చేసుకోవాలని అలాగే ఎండ ఎక్కువగా ఉన్నందున ఏవైనా పనులు ఉంటే ఉదయము 10 గంటల లోపు చూసుకోవాలని అటు తర్వాత ఇంటిలోనే ఉండాలని మంచి నీరు ఎక్కువగా తీసుకోవాలని, వడ దెబ్బ సోకకుండా జాగ్రత్తగా ఉండాలని ప్రజలు అందరూ తప్పని సరిగా మాస్కులు ధరించాలని సూచించారు.

రేపు మున్సిపల్ సాధారణ సమావేశం

పలమనేరు - విశాలాంధ్ర : పురపాలక సంఘ కార్యాలయం కౌన్సిల్ హాల్ నందు బుధవారం 11 గంటలకు సాధారణ సమావేశం గౌరవ చైర్ పర్సన్ పవిత్ర అధ్యక్షతన జరుపబడును. కావున ఈ సమావేశానికి మున్సిపల్ వైస్ చైర్మన్లు చాన్మా, కిరణ్, గౌరవ కౌన్సి లర్లు కోఆప్షన్ మెంబర్లు అపిషియో సభ్యులు తప్పక హాజరు కావలసిందిగా కోరడమైనది.

బంగారమ్మకు ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం గ్రామ దేవత శ్రీ బంగారమ్మ మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషే కాలు పూజలు నిర్వహించారు. ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భకులు అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. కొందరు భక్తులు పొంగల్లో పెట్టి నైవేద్యం అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కే.ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్లేభక్తులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియ వ్యక్తి ఆత్మహత్య

చిత్తూరు -విశాలాంధ్ర: చిత్తూరు నగరం మెసానికల్ గ్రౌండ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు చిత్తూరు వన్ టౌన్ పోలీస్ తెలిపారు. మంగళవారం ఉదయం సుమారు 50 సంవత్సరాల వ్యక్తి మెకానికల్ గ్రౌండ్ సమీపంలోని ప్రహరీ గోడ వద్ద ఉన్న కమ్మికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్గొన్నట్లు స్థానికుల సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మృతదేహాన్ని చిత్తూర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచినట్లు వివరిం చారు. ఈ వ్యక్తికి సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసిన చిత్తూరు వన్ టౌన్ పోలీసులకు తెలపాలని సూచించారు

చెవిరెడ్డికి విద్యార్థి విభాగం నేతల సత్కారం

విశాలాంధ్ర -తిరుపతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల సమన్వయ కర్త, చంద్రగిరి శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని తిరుపతి, కడప, నెల్లూరు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగంనేతలుసత్కరించారు.మంగళవారం ఎమ్మెల్యే చెవిరెడ్డి స్వగ్రామం తుమ్మలగుంటకు వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ లెక్కల రాజశేఖర్ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడుతూవిద్యార్థివిభాగంబలోపేతానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడు ఉన్నతమైన విద్యను అభ్యసించాలనే తపనతో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. కావున విద్యార్థి విభాగం తరపున ముఖ్యమంత్రి విద్యకోసం చేసిన మేలును ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆదేశించారు. సత్కరించిన వారిలో విద్యార్థి విభాగం నాయకులు నాగరాజు, మని, భరత్, కేదర్, ప్రశాంత్, ప్రసన్న, నిహాల్ పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో మహా సంఘర్షణ ర్యాలీలో రైతులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ముని శంకర్ పిలుపునిచ్చారు. నారాయణవనం మండలంలోని మంగళవారం ఉదయం పాలమంగళం వద్ద చలో ఢిల్లీ గోడ పత్రికలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ముని శంకర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి, కార్మికులకు, వ్యతిరేకంగా నూతన చట్టాలను తీసుకువస్తూ, ఇప్పటికే రైతులకుకార్మికులకుఅనుకూలమైన చట్టాలను రద్దు చేస్తూ నిరంకుశమైన పాలన చేస్తున్నందున ఏప్రిల్ 5వ తేదీన రైతులు, కార్మికులు కూలీలు, మహా సంఘర్షణ ర్యాలీగా రామ్ లీలా మైదానంలో జరిగే ఆందోళన కార్యక్రమానికి మండలంలో ఉన్న రైతులు కూలీలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతులు కార్మికులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

విశాలాంధ్ర - వెంకటగిరి : గరుడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక బాలయ్య పల్లి జడ్పీ హైస్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న టువంటి విద్యార్థినీ విద్యార్థులకు మంగళ వారం పరీక్ష సామాగ్రిను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గరుడ ఫౌండేషన్ కో పౌండర్ గెరిటి చెంచయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్ష సమయంలో నూతన ఉత్సాహం నింపిన వారవుతామని, విద్యార్థి దశ నుండి, ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి, ఉండాలని సమాజంలో ఉన్న రుగ్మతలు పోవాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది అని పిలుపుని చ్చారు. కష్టపడి ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, సమాజాన్ని తీర్చి దిద్దే భవిష్యతు తరాలు మీరేనన్ని గెరిటి చెంచయ్య యాదవ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం ప్రధానోపా ధ్యాయు లు.మాట్లాడుతూ గరుడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను వారు అభినందిస్తూ , ఈ పాఠశాలలోనే పదో తరగతి విద్యార్థిని విద్యార్థుల కు ఎగ్జామ్స్ కిట్ అందజేయడం చాలా సంతోషమని ఫౌండేషన్ కో ఫౌండర్ గెరిటి చెంచయ్య యాదవ్ ధన్యవా దాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బూతు ప్రసన్నకుమార్, పీఎం శివ నారాయణ, సీఆర్ పి గుండుబోయిన గిరి మరియుపాఠశాలసిబ్బంది,విద్యార్థినివిద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంతర్గత ఆడిట్‌పై పొదుపు సంఘాలకు అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాస్ మహిళా వాణి కార్యాలయం, శ్రీకాళహస్తి నందు, రాష్ట్రీయ సేవాసమితి పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరాజు ఆదేశానుసారం, పొదుపు సంఘాలకు అంతర్గత ఆడిట్‌పై అవగాహన కల్పించారు. ప్రతి సంవత్సరము పొదుపు సంఘాల అంతర్గత ఆడిట్ విభాగము ద్వారా ఆడిట్ చేసి ప్రతి సంఘానికి ఆడిట్ రిపోర్ట్ అందించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఫిబ్రవరి నెలలో అంజూరు క్లస్టర్ లో ఉన్న 69 సంఘాలను, 807 మంది సభ్యులకు సంబంధించి ,అన్ని పుస్తకాలను, పొదుపులు ఆఫీసు నుంచి ఇచ్చిన అప్పులు పొదుపుల పై వడ్డీలు, మూల నిధిలో భాగం, బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన అన్ని లెక్కలను, సంఘాలు జరుపు సమయములోనే అందరి సభ్యుల సమక్షంలో ఆడిట్ చేశారు. అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేసి, ప్రతి సంఘానికి ఇద్దరు లీడర్లను పిలిపించి ఆడిట్ రిపోర్ట్ అందించి, అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి సంఘాన్ని, పారదర్శకంగా, అందరి సమక్షంలో ఆడిట్ చేసి, అన్ని సంఘాల లెక్కలన్నీ సరిచూసి అవగాహన కల్పించి ,సంఘాల, సభ్యుల అభివృద్ధికి పూర్తిగా తోడ్పాటు అందిస్తున్నట్లు తెలియజేసారు. ఈకార్యక్రమంలోసిబ్బంది,మహిళాసమాఖ్యసభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నే పల్లి వెంకటాచలపతికి ఘనసన్మానం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పొన్నే పల్లి వెంకటా చలపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం పలువురు న్యాయ వాదులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొన్నే పల్లి వెంకటాచలపతి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా కాకి చిన్న అంకయ్య, ప్రధాన కార్యదర్శిగా వికే .రాజేష్ రాయల్, సహాయ కార్యదర్శిగా సి. వెంకటేశ్వర్లు, ట్రెజరర్ గా పి. దుష్య ంత్ బాబు, మహిళ ప్రతినిధిగా కే. దేవి లు ఏకగ్రీవంగా నియమితులైనట్లు తెలిపారు.ఈసన్మానకార్యక్రమంలోకార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించాలి: కలెక్టర్

జిల్లాలో పరిశ్రమలకు సంబంధించిన 51 క్లైములకు రూ.5.12 కోట్లు ఆమోదం

విశాలాంధ్ర - తిరుప : పి.ఎం.ఈ.జీ.పి రుణాలను సకాలంలో గ్రౌన్డింగ్ చేయాలని, పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి). సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కార్యక్రమం (పి.ఎం.ఈ.జీ.పి.) క్రింద కే.వి.ఐ.సి. లను సమీక్షిస్తూ లక్ష్య సాధనలో పురోగతి మెరుగుపడాలని మరియు ఎల్.డి.ఎం. వాటికి అనుబంధ బ్యాంకులు లోన్లు ఇచ్చేలా సత్వరమే గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగిల్ డెస్క్ విధానంలో జిల్లా ఏర్పడిన నాటి నుండి 541 పరిశ్రమలకు గాను 514 అనుమతులు ఇచ్చామని మరో 16 పరిశీలనలో ఉన్నాయని అన్నారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 51 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ.5.12 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 30, విద్యుత్ సబ్సిడీ 14, వడ్డీ రాయితీ 2, స్టాంప్ డ్యూటీ 1, ల్యాండ్ కాస్ట్ 1, సేల్స్ టాక్స్ 3 యూనిట్లకు ఆమోదించారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ఏర్పేడు మండలం మధవమాల కింద వుడ్ కార్వింగ్ క్లస్టర్, కాపర్ వేజెల్స్ క్లస్టర్ ఎర్రమరెడ్డిపాలెం,రేణిగుంట మండలం, వెంకటగిరి శారీ ప్రింటింగ్ మరియు డైయింగ్ క్లస్టర్, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించారు. తిరుపతి జిల్లా నుండి పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతులు జనవరి2023 నాటికి దాదాపుగా రూ. 14176 కోట్లుగా ఉందని వివరించారు. జిల్లాలో పరిశ్రమలు భద్రత ప్రమాణాలు అమలు చేయాలని, ప్రమాదాల నివారణకు తరచూ సంబందిత అధికారులు సేఫ్టీ మెజర్మెంట్ పై అవగాహన కల్పించి తప్పని సరిగా అమలు చేసేలా చూడాలని ఆదేశించారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వివరిస్తూ 35 పరిశ్రమలు తనిఖీ చేప ట్టడం జరిగిందనీ తెలిపారు. పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరిం చాలని ఆదేశించారు. తిరుపతి, నాయుడుపేట ఏపిఐఐసికి సంబ ంధించి మొత్తం 2 పరిశ్రమల స్థాపనకు గల కాలపరిమితిని పొడి గించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిశ్రమల అధికారి ప్రతాప్‌రెడ్డి,జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి సుహానా సోని,లీడ్ బ్యాంకు మేనేజర్ సుభాష్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామ కృష్ణరెడ్డి,జిల్లా ఫైర్ ఆఫీసర్ రమణయ్య, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ నరేంద్ర, ఉప కార్మిక లేబర్ కమిషనర్ బాలు నాయక్ వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్ర వ్యవస్థకు గుండెకాయ క్లాప్ మిత్రాలే

జగనన్న స్వచ్ఛ సంకల్ప ముగింపు శిక్షణలో డీఎల్పీఓ రూపారాణి

విశాలాంధ్ర- సత్యవేడు: ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్ర వ్యవస్థకు గుండెకాయ క్లాప్ మిత్రాలని డిఎల్పిఓ రూపారాణి అన్నారు.సత్యవేడు బృందావనంలో గ్రామ సర్పంచ్ మంజుల రమేష్ అధ్యక్షతన,పంచాయతీ సెక్రటరీ ముని రవికుమార్ పర్యవేక్షణలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న జగనన్న స్వచ్ఛ సంకల్ప శిక్షణా కార్యక్రమం మంగళవారంతో ముగిసింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న డివిజనల్ పంచాయతీ అధికారి రూపారాణి మాట్లాడుతూ ఇటీవల పంటల సాగులో రసాయన ఎరువుల వినియోగం అధికమైందన్నారు.తద్వారా ఆహార పదార్థాల్లో రసాయన కారకాలు ఉండడం వల్ల ప్రజలు పలు రకాల జబ్బులకు గురి అవుతున్నట్లు ఆమె చెప్పారు.ఈ నేపథ్యంలో రసాయన ఎరువుల వాడకండి తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఉద్దేశంతో ప్రభుత్వం బృందావనంలో వర్మీ కంపోస్టు తయారు చేయడానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఇందులో భాగంగానే చెత్త నుంచి సంపద సృష్టించడానికి ఘన వ్యర్థాల నిర్వహణ మెరుగుపరచడానికి సంబంధిత క్లాప్ మిత్రలకు, పంచాయతీ సెక్రటరీలకు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, వెటర్నరీ అసిస్టెంట్లకు అవసరమైన శిక్షణ ఇస్తున్నట్లు ఆమె గుర్తు చేశారు. బృందావనాలలో చెత్త నుంచి సంపదను తయారు చేయడానికి అందరూ భాగస్వామ్యం కావలసి ఉందన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రతి ఊర్లో చెత్త కనిపించకుండా చేయవచ్చునన్నారు.తద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడు గలుగుతామన్నారు.పంచాయతీలకు కూడా ఆదాయం లభిస్తుంది అన్నారు.వర్మీ కంపోస్టు తయారు చేయడం వల్ల స్థానికంగా ఉన్న రైతులు పంటల సాగులో వినియోగించుకోవచ్చును అన్నారు.దీనివల్ల భూసారం పెరుగుతుందన్నారు.ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించాలంటే ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి బృందావనానికి తరలించాలన్నారు. తదనంతరం తడి చెత్త పొడి చెత్తను వేరు చేయాలన్నారు. అనంతరం వర్మి కంపోస్టు తయారు చేయడానికి వర్మీ బెడ్లను సిద్ధం చేసుకోవాలన్నారు.అనంతరం ఇన్సిలేటర్ ప్రక్రియను కొనసాగించి వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేసుకోవచ్చని అన్నారు.అయితే శిక్షణ ద్వారా తెలుసుకున్న అన్ని అంశాలను సిబ్బంది వారి వారి పంచాయతీలలో అమలు చేస్తేనే లక్ష్యం నెరవేరుతుందన్నారు.వర్మీ కంపోస్టు తయారీ ప్రక్రియను వేగర వరచడం గ్రామాలలో ఆహ్లాదకర వాతావరణ, పచ్చదనాన్ని చూడొచ్చని రిసోర్స్ పర్సన్ రవికుమార్ పేర్కొన్నారు.ముగింపు శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ రవి,శ్రీకాళహస్తి పంచాయతీరాజ్ విస్తరణాధికారి సురేంద్రనాథ్, శ్రీకాళహస్తి,తొట్టంబేడు,వరదయ్యపాలెం మండలం నుంచి పలువురు పంచాయతీ సెక్రెటరీలు ప్రకాష్,శివ శంకర్ రెడ్డి,భార్గవ్,శారదాదేవి,గోపాల్,పద్మనాభ రాజు,నరేష్, స్థానిక పంచాయతీ సెక్రటరీలు సునీల్ ,హరీష్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ హర్ష,త్యాగరాజు,కీర్తన,మహేష్, సర్పంచులు సుబ్రమణ్యం, పద్మమ్మ,స్వప్న, లోకేశ్వరి,శ్యామల,ఉప సర్పంచ్ గోపాల్,వెంకటగోవిందు, నీలిమ మహేంద్ర పలువురుక్లాపు మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

చెంగాలమ్మ దేవస్థానంలో ఉండి లెక్కింపు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి హుండీలు ఈ రోజు తెరిచి లెక్కించుట జరిగినది.2 నెలలు 23 రోజులకు గాను రూ"52,76,010/-లు నగదు, విదేశీ కరెన్సీ:- యు ఎస్ ఏ డాలర్స్-255, యు ఎస్ ఏ దిరహమ్స్-205, ఒమన్-2 రియాల్స్, సౌది-50 రియాల్స్ మరియు అన్నదానం రూ.61612/-లు ఆదాయం చేకూరినది. ఈ కార్యక్రమంలో చైర్మన్, దువ్వూరు బాల చంద్రా రెడ్డి, కళత్తూరు రామ మోహన్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్ రెడ్డి, వంకా దినేష్ కుమార్, బండి సునీత, శ్రీమతి మన్నెముద్దు పద్మజ, శ్రీమతి నాయుడు కుప్పం నాగమణి, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు ముంగుర అమరావతి, దేవస్థానము సిబ్బంది, మెప్మా సభ్యులు, విశ్రాంతి బ్యాంకు ఉద్యోగులు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి, శ్రీ పి.రామకృష్ణ రెడ్డి గారి పర్యవేక్షణలో, కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి సమక్షంలో లెక్కింపు పూర్తి చేయుట జరిగినది.

బొజ్జల కుటుంబంపై పరుష పదజాలం వాడితే ప్రజలు క్షమించరు

-టీడీపీ ఎస్సీ, ఎస్టీ విభాగం నేతల మండిపాటు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బొజ్జల కుటుంబంపై పరుష పదజాలం వాడితే ప్రజలు క్షమించరని తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదిపాకుల గోపినాథ్, ఎస్టీ విభాగం తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు సుబ్బయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం వారు మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తిలో ఉన్న శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా మూల విరాట్టు తొలగించేటపుడు విపక్ష పార్టీలకు సమాచారం లేదని... అక్కడ దొరికిన బంగారు నాణేలు వివరాలు ప్రజలకు తెలియ చేయలేదని... వీటిని రహస్యంగా విక్రయించే అవకాశం ఉందని తమ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారన్నారు. ఇలా ప్రతిపక్ష నేత అనుమానం వ్యక్తం చేసినపుడు వాస్తవాలు నిరూపించుకోవాల్సిన బాధ్యత ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలిపై ఉందన్నారు. అయితే వారు అలా చేయకుండా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరుష పదజాలంతో దూషించడం వారి సంస్కార హీనతకు నిదర్శనమన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్, సాధన మున్నా రాయల్, పసల సుమతి తమ స్థాయిని మరచి పోయి దిగజారి నీచంగా మాట్లాడటం చూస్తుంటే వారి అధికార మదం బయట పడుతోందన్నారు. ముక్కంటి సన్నిధిలో ధర్మకర్తల మండలి సభ్యులుగా ఉంటూ... ప్రతిపక్ష నేత గురించి హీనంగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఇలాంటి సంస్కారం లేని వారు ధర్మకర్తల మండలి సభ్యులుగా ఉండటం శ్రీకాళహస్తి వాసులకే అవమానం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బుల్లెట్ జయశ్యామ్, సాధన మున్నా రాయల్, పసల సుమతి ఎలాంటి వారో శ్రీకాళహస్తి వాసులకు అందరికీ తెలుసన్నారు. ధర్మకర్తల మండలి సభ్యుల ముసుగులో వీరు ఆలయంలో చేస్తున్న దోపిడీ అందరికీ తెలిసిందే అన్నారు. ఇలాంటి నీచ సంస్కృతి గల వారికి ధర్మకర్తల మండలి సభ్యత్వం ఇవ్వడం సిగ్గుగా ఉందన్నారు. బొజ్జల కుటుంబం ఎలాంటిదో అందరికీ తెలుసని... అలాంటి మహోన్నత వ్యక్తులను విమర్శించే స్థాయి వీరికి లేదన్నారు. బొజ్జల కుటుంబ సభ్యులు ముక్కంటి ఆలయం నుంచి వెండి దీపాలు తీసుకెళ్లారని వీరు చేస్తున్న ఆరోపణలు అర్థరహిత మన్నారు. ఈ విషయంలో కాణిపాకం లేదా ముక్కంటి ఆలయంలో ప్రమాణం చేయడానికి తాము సిద్ధమని వారు ప్రకటించారు. ఇకపై ఇలాంటి పరుష పదజాలంతో బొజ్జల కుటుంబ సభ్యులను విమర్శిస్తే క్షమించమని వారు హెచ్చరించారు. ప్రజలే వీరికి తగిన సమయంలో గుణపాఠం చెబుతారన్నారు.

ప్రణాళిక బద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలు

ఘనంగా తొండమనాడు జిల్లా పరిషత్‌ఉ న్నత పాఠశాల వార్షికోత్సవం



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విద్యతోనే అభివృద్ధి అని, ప్రణాళిక బద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని విద్యాశాఖ అధికారిణి భువనేశ్వరి తెలిపారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు సరస్వతీ పూజ నిర్వహించి విద్యలో తమ అభివృద్ధి సాధించాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారిణి భువనేశ్వరి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఇది జీవితంలో తొలిమెట్టని ఇక్కడ విజయం సాధిస్తే జీవితంలో ఎక్కడైనా అన్ని రంగాలలో రాణిస్తారని పదవ తరగతి పరీక్షల్లో శ్రద్ధగా చదివి సంవత్సరం అంతా కష్టపడిన చదువును పరీక్షల్లో శ్రద్ధగా ప్రశ్న పత్రాలు క్షుణ్ణంగా చదివి సమాధానాలు క్లుప్తంగా క్షుణ్ణంగా రాసి, అత్యధిక మార్కులు సాధించి, ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించి మండల స్థాయిలో పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు సాధించి అభివృద్ధి పథంలో రాణించాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉపాధ్యాయులందరూ సంవత్సరకాలం సబ్జెక్టులన్నీ బాగా అర్థమయ్యే రీతిలో బోధించారని మీరు పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించడమే మీ బాధ్యతని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో కఠోర శ్రమ ప్రణాళికా బద్ధంగా చదవాలని ఉద్భవించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు విద్యార్థులకు సరస్వతీ పూజ నిర్వహించి ఉపాధ్యాయులు చే తల్లిదండ్రులచే ఆశీస్సులు అందించారు. ప్రజాప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుప్పయ్య, సుబ్రహ్మణ్యం, మోహన్ బాబు, చలం, భాస్కర్, మహాదేవ, శెట్టి గోవర్ధన్ శెట్టి, తేజ, సుజాత, ఫ్లోరెన్స్ ,చంద్రకుమారి, భవిత, హేమ, సి అర్ పి కుమార్ ,పాఠశాల కమిటీ చైర్మన్ సారిక ,ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్లు చంద్రశేఖర్, సుస్మిత, శ్రీనివాసులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చిల్లకూరు: జాతీయ రహదారిపై బూదనం టోల్ ప్లాజా సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మరణించారని కడివేడు విఆర్వో బాలాజీ ఫిర్యాదు మేరకు చిల్లకూరు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరణించిన వ్యక్తి షుమారు 50 నుండి 55 సంవ త్సరాల వయసు ఉండవచ్చు అని , మెడలో రుద్రాక్ష మాల దరించి ఉన్నా డని తెలిపారు. సదరు గుర్తు తెలియని వ్యక్తి గురించి వివరాలు తెలిసిన వారు చిల్లకూరు పోలీసు వారిని సంప్రదించాలని కొరారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

ఆడపడుచులు ఆర్థికంగా ఎదుగుటకే 'ఆసరా'

- సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ఆడపడుచుల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలు మహారాణులుగా ఎదుగుటకు ఆసరా అందిస్తున్నారని సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. మండలంలోని నీర్పాకోట గ్రామంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు మంగళవారం వైయస్సార్ ఆసరా పథకం మూడో విడత నగదు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి అధిమూలం హాజర య్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహి ళలు ఆర్థికంగా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారు. మూడో విడత నగదు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న దన్నారు, ప్రజలు అడగకపోయినా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథ్ రెడ్డి, జడ్పిటిసి ప్రతిమ, ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, సురుటుపల్లి దేవస్థానం డైరెక్టర్ అజయ్ కుమార్ రెడ్డి, బి ఎన్ కండ్రిగ పంచాయితీ ఉప సర్పంచ్ కె ఎం రాజా, కొత్తపాలెం సర్పంచ భర్త హరిప్రసాద్, ఇంచార్జ్ ఎంపీడీవో త్రివిక్రమ రావు,వెలుగు ఏపిఎం ఇందిరమ్మ, తులసి యాదవ్, వెంకటయ్యా యాదవ్, శంకరయ్య, నాయకులు కార్యకర్తలు సుమారు 500 మంది మహిళలు పాల్గొన్నారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.44కోట్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ.1,44,99,662లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు పర్యవేక్షణలో మంగళవారం హుండీ ఆదా యం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద హుండీల ద్వారా పై ఆదాయ ంతో పాటు 74.1 గ్రాములు బంగారం, 472.162కిలోల వెండి, 71 నోట్లు విదేశీ కరెన్సీ వచ్చింది. ఈనెల1వ తేదీనుంచి 27 రోజుల వ్యవధిలో ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

పేదల భూములు కాపాడాలి

- సిపిఐ, జనసేన ఎమ్మెల్యేకి వినతి

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర -వరదయ్యపాలెం: మండలం పెద్దపాండూరు పంచాయతీకి చెందిన సుబ్బా నాయుడు కండ్రిగ వద్ద ఉన్న భూములు పురావస్తు శాఖ వాళ్ళు ఇవి మా భూములని ఖాళీ చేయాలని వేధిస్తున్నారని ఆ గ్రామస్తులతో కలిసి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం, చిన్ని రాజ్, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి, తడ, శ్రీనివాసులు, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం కి వినతి పత్రం సమర్పించడం జరిగింది, ఈ భూములు సుబ్బానాయుడు కండ్రిగ పేదలకు రెవెన్యూ అధికారులే సాగుకు పట్టాలు ఇచ్చారని ఇళ్ల స్థలాలు ఇచ్చారని అంగన్వాడి పాఠశాల ప్రాథమిక ప్రాథమిక పాఠశాల జగనన్న కాలనీ అన్ని కూడా ఈ భూములలోనే నిర్మాణం జరుగుతా ఉందని రాళ్లగుట్ట గా ఉన్న భూములను పేదవాళ్లు ఎంతో శ్రమకోర్చి సాగు లేక తేవడం జరిగిందని ఎమ్మెల్యే దృష్టికి తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య ను పరిష్కారం చేసుకుందామని హామీ ఇచ్చారు స్థానిక పోలీస్ అధికారులు అలాగే స్థానిక రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ పురావస్తు శాఖ వారు వస్తే నాకు సమాచారం ఇవ్వాలని పేదలకు రక్షణ కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ధనుంజయ. సుబ్రహ్మణ్యం సిపిఐ నాయకులు చిన్ని రాజ్ జనసేన నాయకులు తడ శ్రీనివాసులు వైసీపీ. స్థానిక విలేకరి మహేష్ మాయారి మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి వైసీపీ నాయకులు దామోదర్ రెడ్డి ఉజ్జల రెడ్డి వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

రుక్మిణి మరణం టీడీపీకి తీరని లోటు : గాలి మురళీనాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీ బీసీ మహిళా విభాగం అధ్యక్షురాలు రుక్మిణి మరణం తీరని లోటని ఆ పార్టీ మండల అధ్య క్షులు గాలి మురళీనాయుడు అన్నారు. తొట్టం బేడు మండలం చోడవరం పంచాయతీకి చెందిన ఊకాట రామకృష్ణయ్య సతీమణి, బీసీ మహిళా అధ్యక్షురాలు ఊకాట రుక్మిణి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. దీంతో ఆమె భౌతిక కాయానికి గాలి మురళీనాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. అనంతరం దివంగత నేత బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీ మణి బొజ్జల బృందమ్మ చరవాణి ద్వారా రుక్మిణి కుమార్తెలు జ్యోత్స్న, బిందు, భర్త రామకృష్ణయ్యను పలకరించి సంతాపం తెలియచేశారు. వీరి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రుక్మిణి కుటుంబ సభ్యులకు రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, చంద్రా రెడ్డి, సుబ్రహ్మణ్యం, వెంకటయ్య, గురునాథం, తాతయ్య, సాలి రాజా, జనార్ధ న్, రమేష్, గుండే లిగుంట సుబ్రహ్మణ్యం తదితరులు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

భారీ వాహనం సీజ్

విశాలాంధ్ర-చిల్లకూరు: జాతీయ రహదారిపై మంగళవారం గూడూరు యంవిఐ సునీల్ అదిక లోడుతో సరైన ధ్రువ పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న భారీ వాహనాన్ని సీజ్ చేసి చిల్లకూరు పోలీసు స్టేషన్ లో అప్పగించారు.

ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగడమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర - వెంకటగిరి : ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగి సాధికారతను సాధించాలని జగనన్న అసరా పథకం ద్వారా ఆర్థిక సావలం మనకు చేస్తున్నారని వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని వెంక టగిరి మండల మరియు వెంకటగిరి మునిసిపాలిటిలని కలిపి స్థానిక కళ్యాణ మండపం నందు వైఎస్ఆర్ ఆసరా 3వ విడత కార్యక్రమంలో పాల్గొని వెంకటగిరి మండలం పరిధిలో మరియు వెంకటగిరి మునిసిపాలిటి పరిధిలోని సంఘమిత్ర సభ్యులకు 7.90 కోట్ల రూపా యల చెక్కును 989 గ్రూపులకు అందజేసిన నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆయన మాట్లాడుతూవై. యస్.ఆర్.ఆసరా 3 వ విడత సంబరాల్లో భాగంగా నేడు వెంకటగిరిలో నిర్వహించిన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూముఖ్య మంత్రిశ్రీవైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత, ఆర్థిక స్వాలంభన, సుస్థిరమైన ఆర్థికాభివృద్ధి, వారి కుటుంబాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ.. వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా.నేరుగా అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లోకి మూడో విడత నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.గత ప్రభుత్వం డ్వాక్రా అక్క చెల్లెమ్మ లను మోసం చేసి, వారికి రుణ మాఫీ చేయకుండా కాలయాపన చేస్తూ మహిళలను మనోవేదనకు గురిచేయగా.. పాదయాత్రలో మన ప్రియతమ ముఖ్యమంత్రిమహిళల ఇబ్బందులను స్వయంగా అర్థం చేసుకుని ..ఇచ్చిన మాట ప్రకారం మాట ప్రకారం.. మడమ తిప్పకుండా నాలుగు విడతల్లో డ్వాక్రా మహిళల బకాయిలను మాఫీ చేస్తానంటూ ప్రవేశ పెట్టిన మహత్తర సంక్షేమ పథకమే " వైయస్సార్ అసరా" గా తెలిపారనియోజకవర్గ పరిధిలో ఆరు మండలాలోని అక్కచెల్లెమ్మ లను..ఈ కార్యక్రమాల ద్వారా నేరుగా కలుసుకొని, వారి కష్టసుఖాలను తెలుసుకోవడానికి, వారితో నేరుగా నాలుగు మంచి మాటలు చెప్పడానికి, మీ సోదరునిగా కలవడం ఈ ఆసరా వారోత్సవాల సందరం.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని శంఖం పల్లి సమీపంలో పూతలపట్టు నాయుడుపేట - జాతీయ రహదారిపై పాడుబడ్డ దాబా హెూటల్ గదిలో ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉండగా మంగళవారం గుర్తించారు. సిఐ రాజశేఖర్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శంఖంపల్లి సమీపంలోని పాడు పడ్డ దాబా హెూటల్ గదిలో సుమారు 25 నుంచి 35 సంవత్సరాలు మధ్య వయసు కలిగిన వ్యక్తి మృతి చెంది ఉండగా స్థానికులు గుర్తించి తమకు సమాచారం అందించారని తెలిపారు. మృతుడు టీ షర్టు , జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడని మృతదేహం బాగాఉబ్బి పోయి దుర్వాసన వస్తున్నదని చనిపోయి వారం రోజులు అయి ఉండవచ్చునని ఆయన తెలిపారు ఈ ఘటనపై సీఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.